అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శుక్రవారం 11, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :54 | పేజీలు :05


3లో..

## మహనీయుడు పూలే

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
- ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి
- నివాళులర్పించిన పలువురు


5లో..

బీఆర్ఎస్ 27 సభపై

## విచారణ 21 వాయిదా



అపార్ట్ మెంట్లపై

# పెంట్ హౌస్‌లు!

జీడబ్ల్యూఎంసీ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు పాతర

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనేక మంది ఇల్లీగల్ నిర్మాణాలు చేస్తున్నారు. ప్రధానంగా కొందరు బిల్డర్లు సైతం అక్రమ నిర్మాణాల్లో పోటీ పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ అపార్ట్ మెంట్లపై పెంట్ హౌస్ లు నిర్మిస్తున్నారు. అవసరమైతే రాజకీయ పలుకుబడినీ ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో అడ్డుకోవాల్సిన జీడబ్ల్యూఎంసీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అపార్ట్ మెంట్లపై పెంట్ హౌస్ ల నిర్మాణం రోజు రోజుకి పెరిగిపోతుంది. ఇందులో భాగంగా హనుమకొండ అడ్వకేట్స్ కాలనీలోని ఆరో నెంబర్ రోడ్డులో జరిగిన ఓ పెంట్ హౌస్ నిర్మాణం వివాదానికి దారితీసింది. ఇక్కడ ఓ అపార్ట్ మెంట్ పై ఐదవ అంతస్తు పైన బిల్డర్ తన పలుకుబడిని ప్రయోగించి అక్రమంగా పెంట్ హౌస్ నిర్మించాడు.

- అక్షరదర్బార్, హనుమకొండ

- అపార్ట్ మెంట్లపై అక్రమంగా పెంట్ హౌస్ ల నిర్మాణం
- పెంట్ హౌస్ ల నిర్మాణంలో కొందరు బిల్డర్లు పోటీ
- అక్రమాలకు అవసరమైతే రాజకీయ పలుకుబడి ప్రయోగం
- అడ్డుకోవల్సిన జీడబ్ల్యూఎంసీ అధికారులు ప్రేక్షకపాత్ర
- హనుమకొండలో ఓ అపార్ట్ మెంట్ పెంట్ హౌస్ పై వివాదం

2లో..



## జాబ్ మేళా సక్సెస్

- 23,238 మంది నిరుద్యోగులు హాజరు
- 5,631 మందికి నియామక పత్రాలు అందజేత
- సక్సెస్ కోసం పని చేసిన వారికి మంత్రి సురేఖ థాంక్స్


5లో..

సాంకేతిక విద్యాభివృద్ధికి

## కాంగ్రెస్ పునాది

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- రూ.28 కోట్లతో పాలిటెక్నిక్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ
- పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ ప్రావిణ్య, కుడా చైర్మన్

5లో..





## 22 మంది మావోయిస్టుల సరెండర్

4లో..

- ములుగు జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు
- లొంగిపోయిన వారిలో ముగ్గురు ఏసీఎంలు, ఒక పార్టీ సభ్యుడు, 18 మంది ఆర్పీసీ సభ్యులు
- వివిధ చోట్ల పోలీసులపై దాడుల్లో పాల్గొన్న ఏసీఎంలు

# అపార్ట్‌మెంట్లపై పెంట్ హౌస్‌లు!

- జీడబ్ల్యూఎంసీ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు పాతర
- అపార్ట్ మెంట్లపై అక్రమంగా పెంట్ హౌస్ ల నిర్మాణం
- పెంట్ హౌస్ ల నిర్మాణంలో కొందరు బిల్డర్లు పోటీ
- అక్రమాలకు అవసరమైతే రాజకీయ పలుకుబడి ప్రయోగం
- అడ్డుకోవల్సిన జీడబ్ల్యూఎంసీ అధికారులు ప్రేక్షకపాత్ర
- హనుమకొండలో ఓ అపార్ట్ మెంట్ పెంట్ హౌస్ పై వివాదం



అక్షరదర్బార్, హనుమకొండ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనేక మంది ఇల్లీగల్ నిర్మాణాలు చేస్తున్నారు. ప్రధానంగా కొందరు బిల్డర్లు సైతం అక్రమ నిర్మాణాల్లో పోటీ పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ అపార్ట్ మెంట్లపై పెంట్ హౌస్ లు నిర్మిస్తున్నారు. అవసరమైతే రాజకీయ పలుకుబడినీ ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో అడ్డుకోవాల్సిన జీడ బ్ల్యూఎంసీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అపార్ట్ మెంట్లపై పెంట్ హౌస్ ల నిర్మాణం రోజు రోజుకి పెరిగిపోతుంది. ఇందులో భాగంగా హనుమకొండ అడ్వకేట్స్ కాలనీలోని ఆరో నెంబర్ రోడ్డులో జరిగిన ఓ పెంట్ హౌస్ నిర్మాణం వివాదానికి దారితీసింది. ఇక్కడ ఓ అపార్ట్ మెంట్ పై ఐదవ అంతస్తు పైన బిల్డర్ తన పలుకుబడిని ప్రయోగించి అక్రమంగా పెంట్ హౌస్ నిర్మించాడు.

### - ప్రభుత్వ నిబంధన ఇది

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక అపార్ట్ మెంట్ నిర్మాణం చేపట్టే ముందు నిర్మాణదారులు మున్సిపల్ సహా వివిధ శాఖల నుంచి అనుమతులను పొందాల్సి ఉంది. అయితే నిబంధనల్లో అపార్ట్ మెంట్ పై పెంట్ హౌస్ నిర్మించకూడదనేది ఒకటి. ఈ నేపథ్యంలో మున్సిపల్ శాఖ అపార్ట్ మెంట్ లపై పెంట్ హౌస్ నిర్మాణానికి ఎక్కడ కూడా అనుమతి ఇవ్వటం లేదు. కొందరు బిల్డర్లు మాత్రం నిబంధనలను తోసి రాజని అపార్ట్ మెంట్లపై పెంట్ హౌస్ ల ను నిర్మిస్తున్నారు. ఎనిమిదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం అపార్ట్ మెంట్లపై అక్రమంగా వెలిసిన నిర్మాణాలను బీఆర్ఎస్ స్కీం ద్వారా రెగ్యులరైజ్ చేసేందుకు యజమానుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఇందులో భాగంగా అపార్ట్ మెంట్లపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పెంట్ హౌస్ లనూ రెగ్యులరైజ్ చేసుకోవడానికి యజమానులు దరఖాస్తు అందజేశారు. అయితే అక్రమ నిర్మాణాలపై కోర్టులో కేసు ఉన్నందున ఇవేవీ రెగ్యులరైజ్ కాలేదు. ఇప్పటికీ అపార్ట్ మెంట్లపై పెంట్ హౌస్ లను నిర్మించవద్దనే నిబంధన అమల్లో ఉంది. కానీ, బిల్డర్లు కొందరు ఈ నిబంధన పక్కన పెట్టి ఆ పార్ట్ మెంట్లపై అక్రమంగా పెంట్ హౌస్ లను నిర్మించి కుటుంబ సభ్యులు, బంధువులకు కేటాయించడం లేదా అద్దెకు ఇస్తున్నారు.

### - నగర నడిబొడ్డున..

వరంగల్ మహానగరంలో నడిబొడ్డున ఉన్న హనుమకొండ అడ్వకేట్స్ కాలనీలోని ఆరో నెంబర్ రోడ్డులో కొన్నేళ్ల క్రితం ఓ బిల్డర్ కొత్తగా అపార్ట్ మెంట్ నిర్మించాడు. ఈ అపార్ట్మెంట్ 5వ అంతస్తుపైన నిబంధనలకు విరుద్ధంగా పెంట్ హౌస్ నిర్మించి తన కుటుంబ సభ్యులకు కేటాయించాడు. ప్రస్తుతం ఈ పెంట్ హౌస్ లో ఓ కుటుంబం నివసిస్తుంది. అయితే అపార్ట్మెంట్ పై పెంట్ హౌస్ నిర్మించడంపై కొందరు మున్సిపల్ సహా వివిధ శాఖల అధికారులకు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన లోకాయుక్త అపార్ట్ మెంట్ పై పెంట్ హౌస్ నిర్మించటాన్ని తప్పు పట్టింది. అయితే ఈ అపార్ట్ మెంట్ పై పెంట్ హౌస్ నిర్మించిన బిల్డర్ పొలిటీషియన్, ప్రజాప్రతినిధి కూడా కావడం, రాజకీయ అండ ఉండటం, ఓ మాజీ ఎమ్మెల్యేకు సన్నిహితుడు కావడం వల్ల ఈ వివాదంలో తన పలుకుబడిని ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. దీంతో ఈ వివాదం స్థానికంగా చర్చనీయమైంది. ఇదే సమయంలో అక్రమ నిర్మాణాలపై అధికారుల తీరుపైనా చర్చ జరుగుతుంది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి

అక్షర దర్బార్, నెక్కొండ; నెక్కొండ మండల మడిపెల్లి గ్రామంలో బానోతు నీల –హరిసింగ్ నాయక్ దంపతుల కూతురు రేణుక _ రాజుకుమార్ ల వివాహానికి టీపీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,చల్ల పాపిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కుసునోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## వడదెబ్బతో తాపీ మేస్త్రి మృతి



అక్షర దర్బార్, పరకాల : దామెర మండలం కేంద్రంలోని గిద్దలూరి ఆయిలు కొమురు అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేస్తుండగా ఆ ఇంటి నిర్మాణానికి పనిచేస్తున్న హనుమకొండ పట్టణంలోని పోచమ్మ కుంటకు చెందిన తాపీ మేస్త్రి వేముల మల్లేశం సోమవారం వడ దెబ్బకు గురై మృతి చెందినట్లు మృతుడి భార్య వేముల రజిత ఫిర్యాదు చేసినట్లు దామెర ఎస్సై అశోక్ తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మాతృ దీవెన క్యాంటీన్ ప్రారంభం

అక్షర దర్బార్, పరకాల : ఇందిరా మహిళా శక్తి పథకం కింద మాతృ దీవెన క్యాంటీన్ ను మెప్మా మహిళా స్వశక్తి భవనం ఆవరణలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరురాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. క్యాంటీన్ నిర్వహకురాలు గోవిందు సంతోషమ్మ టీంను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డా. కే. నారాయణ, యంపీడీఓ పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ ఏ. విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేష్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మా, సబ్ రిజిస్ట్రార్ డి. సృజన్ కుమార్, పరకాల సిఐ క్రాంతి కుమార్, మెప్మా డీఎంసీ యం రజితా రాణి, మెప్మా పరకాల టీఎంసీ తడుగుల సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మెప్మా ప్రియదర్శిని పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు సరిత తదితరులు పాల్గొన్నారు .



# బీఆర్ఎస్ సభకు తరలిరావాలి




### - మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

అక్షర దర్బార్, కేసముద్రం : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రమోహన్, మాజీ జెడ్పీటిసీ శ్రీనాథ్ రెడ్డి, నీలం దుర్గేష్, నజీర అహ్మద్, సట్ల వెంకన్న, హరీష్ నాయక్, కమటం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**

అక్షర దర్బార్, చిట్యాల : ఎవరెన్ని కుట్రలు కుత్రంతాలు చేసినా తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈనెల 27న జరిగే పార్టీ రజతోత్సవ వేడుకల సభకు అధిక సంఖ్యలో జనాన్ని తరలించేందుకు శుక్రవారం మండలంలోని నవాబ్ పేట, ఏలేటి రామయ్యపల్లి, చింతకుంట రామయ్య పల్లి, కైలాపురం, తిరుమలాపూర్, గుంటూరుపల్లి, చిట్యాల మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదవుల కోసం పుట్టిన పార్టీ కాదు, రాష్ట్రం సాధించడానికి పుట్టిన పార్టీ అన్నారు. ఇప్పుడున్నది దగుల్బాజీ ప్రభుత్వం, దౌర్భాగ్యమైన పరిపాలన చేస్తోందని మండిపడ్డారు. అనంతరం కలికోట రాజపోషయ్య, పర్లపెల్లి సుమంత్, కలికోట కార్తీక్, సంపంగి రాజకుమార్, ఓర్సు శ్రీకాంత్, కలికోట వాసు, మట్టేవాడ రాజు, పర్లపెల్లి అరుణ్ కుమార్ లు మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

### సభను విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

అక్షర దర్బార్, నర్సంపేట : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగసభను విజయవంతం చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలను కోరారు. ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ వేడుకల సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంటోందని అన్నారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా నర్సంపేట నియోజవర్గం నుండి 25 వేల మందికి తగ్గకుండా సభకు తరలించాలని పెద్ది కోరారు.





# విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

## ట్రాన్స్ కో ఎస్ఈ నరేష్, డీఈ మధుసూదన్

అక్షర దర్బార్, మరిపెడ : విద్యుత్ ప్రమాదాల నివారణ పట్ల ప్రజలకు చైతన్యం కల్పించటం తో పాటు విద్యుత్ సిబ్బంది అప్రమత్తం చేస్తున్నట్లు ట్రాన్స్ కో ఎస్ ఈ నరేష్, డి ఈ మధుసూదన్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో లైన్ క్లియర్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆన్లైన్ ద్వారా విద్యుత్ ఎల్ సీ తీసుకోవడంపై అవగాహన కల్పించారు. వేసవి తీవ్రత నేపథ్యంలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో. టెక్నికల్ ఏ డీ ఈ రాజ్య లక్ష్మి, సయ్యద్ మహ్మద్ బిక్కునాయక్ పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

## ఐసీడీఎస్ సూపర్ వైజర్ హేమలత

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రంలోని 4 వ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత మాట్లాడుతూ పిల్లలకి ఆహారంలో అన్ని రకాల పోషకాలు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నారగాని అనిత, దుప్పటి సంపూర్ణ, దుప్పటి కళావతి, దుప్పటి వినోద, ఆయాలు శాంత, రజిత ఆశా వర్కర్ శారద తల్లులు ప్రతిభ , సుప్రియ, రవళి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ 27 సభపై విచారణ 21 వాయిదా

అక్షరదర్బార్, హనుమకొండ: రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సభ నిర్వహణకు అనుమతి కోసం హైకోర్టును ఆశ్రయించగా, శుక్రవారం విచారణ చేపట్టింది. ఎల్కతుర్తిలో బహిరంగ సభకు అనుమతిపై పరిశీలిస్తున్నామని జీపీ పేర్కొన్నారు. వారంలోగా నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. అయితే ఈ నెల 17 లోగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొంటూ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈనెల 21కి వాయిదా పడింది.



నివాళులర్పిస్తున్న భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

# మహనీయుడు పూలే

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
- ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి
- నివాళులర్పించిన పలువురు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సామాజిక, సమానత్వ సాధన కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకలకు కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పూలే చేసిన పోరాటాలు, పాఠశాలల స్థాపన ద్వారా విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శైలజ, డీఈఓ రాజేందర్, పరిశ్రమల శాఖ జీఎం, సిద్దార్థ, డిఆర్డీఓ నరేష్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూరులో..

అక్షర దర్బార్, ఆత్మకూర్ : ఆత్మకూరు మండల కేంద్రంలో జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్, గ్రామ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమార్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మాజీ ఉప సర్పంచ్ మిర్యాల కుమార్, పరకాల అసెంబ్లీ యూత్ జనరల్ సెక్రెటరీ దామెర రాజు, ఆత్మకూరు యూత్ వైస్ ప్రెసిడెంట్ మంగరాజు, దుప్పటిగణేష్, గుండెబోయినశ్యామ్, వడ్డేపల్లి ప్రసాద్, కేదారి, మత్తుర్తి రవి, తదితరులు పాల్గొన్నారు.

### చిట్యాలలో..

అక్షర దర్బార్,చిట్యాల : దళిత బడుగు బలహీన వర్గాలను చైతన్యవంతులను చేసిన సామాజిక విప్లవ జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ అధ్యక్షతన పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్, నవాబ్ పేట మాజీ సర్పంచ్ రత్నాకర్ రెడ్డి, అంబేద్కర్ వాది అంబాల అనిల్, అంబేద్కర్ యువజన సంఘం మండల కోశాధికారి కనకం తిరుపతి, ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, నాయకులు గుర్రం తిరుపతి, పాముకుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

### రాజీపేటలో..

అక్షర దర్బార్, పరకాల : మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో రాజీపేటలో పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్య నారాయణ రావు, జిల్లా నాయకులు ఆర్ పి జయంతి లాల్, బెజ్జంకి పూర్ణ చారి, మార్త రాజభద్రయ్య, పరకాల రూరల్ మండలం అధ్యక్షులు కాసాగాని రాజకుమార్, 64వ బూత్ అధ్యక్షులు తడక పూర్ణచందర్, బండి రాజు,నాయకులు కుక్కల విజయ్ కుమార్, సంగా పురుషోత్తం, మార్త బిక్షపతి, ఓదేలు, కొమ్మిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చిట్యాలలో..

అక్షర దర్బార్, చిట్యాల : సామాజిక సంఘ సేవ విద్యావేత్త జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ.. దేశంలో మొదటిసారిగా మహిళల కోసం పాఠశాలను స్థాపించి స్త్రీల అభివృద్ధికి పాటుపడిన సామాజిక సంఘ సేవకుడు జ్యోతిరావు పూలే అని కొనియారు.

### కేసముద్రంలో..

అక్షర దర్బార్, కేసముద్రం : మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్,బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్,ప్రధాన కార్యదర్శి కముటం శ్రీను,మాజీ ఎంపీటీసి సట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### మహిళా విద్యకు మార్గ దర్శకుడు పూలే

#### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్,శాయంపేట : అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా విద్యకు జ్యోతిరావు పూలే మార్గదర్శకుడని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం పూలే జయంతి సందర్భంగా ఆయన పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాసని చంద్రప్రకాష్, చల్ల చక్రపాణి, మాజీ ఎంపీటీసీ భాస్కర్, రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి కట్టయ్య, రాజేందర్, వరదరాజు. జక్కుల రఘు, కొమురయ్య, శంకరాచారి పాల్గొన్నారు.



శాయంపేటలో నివాళులర్పిస్తున్న దూదిపాల బుచ్చిరెడ్డి



ఆత్మకూరులో నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ రాజు



కాకతీయ హై స్కూల్ లో



నివాళులర్పిస్తున్న పుల్ల మల్లయ్య



పరకాలలో నివాళులర్పిస్తున్న గాజుల నిరంజన్



కేసముద్రంలో నివాళురల్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

## కనిపించే దేవతలు తల్లిదండ్రులు

### వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర

అక్షర దర్బార్,తొర్రూరు : కనిపించే దేవతలు తల్లిదండ్రులు అని వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కెళ్ళపల్లి రవీంద్ర అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామ శివారు పీఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పీఎస్ఆర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ, తిలకధారణ, ప్రదక్షిణ పూజలు నిర్వహించారు. తమ కంటిపాపలు పాదపూజ చేస్తున్న తరుణంలో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. వారి బిడ్డలను ఎదకు హత్తుకొని ప్రేమాభిమానాలు చాటుకున్నాను. ఈ సందర్భంగా వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ... దైవ సమానులైన తల్లిదండ్రులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. పీఎస్ఆర్ కరస్పాండెంట్ డాక్టర్ సోమేశ్వర రావు మాట్లాడుతూ... అమృతం దొరికితే కడుపున పుట్టిన బిడ్డలకు పంచిపెట్టగలిగిన అమృత మూర్తులు తల్లిదండ్రులని కొనియాడారు. కార్యక్రమంలో సహజ ఆనంద యోగ సంస్థ వ్యవస్థాపకులు రమేష్ గురూజీ, పాఠశాల ప్రిన్సిపాల్ బీనా రాజీ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు



## 22మంది మావోయిస్టులు సరెండర్

- ముులుగు జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు
- లొంగిపోయిన వారిలో ముగ్గురు ఏసీఎంలు, ఒక పార్టీ సభ్యుడు, 18 మంది ఆర్పీసీ సభ్యులు
- వివిధ చోట్ల పోలీసులపై దాడుల్లో పాల్గొన్న ఏసీఎంలు

**అక్షరదర్బార్, ములుగు :**

ములుగు జిల్లా ఎస్పీ డా శబరీష్ ఎదుట శుక్రవారం 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పార్టీ ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం)లు ముగ్గురు, పార్టీ సభ్యుడు ఒకరు, ఆర్పీసీ కమిటీ సభ్యులు 18 మంది ఉన్నట్లు ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ఏసీఎంలు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులపై జరిగిన దాడుల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఎస్పీ డా శబరీష్ ములుగులో మీడియాతో మాట్లాడుతూ లొంగిపోయిన 22 మంది మావోయిస్టుల వివరాలను ప్రకటించారు. ములుగు జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ అధికారులు అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం 'పోరుకన్నా ఊరు మిన్న– మన ఊరికి తిరిగి రండి' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తెలుసుకుని 22 మంది మావోయిస్టులు తాజాగా అజ్ఞాతాన్ని వీడి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవనం గడిపేందుకు నిర్ణయించుకుని లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

సరెండర్ అయిన 22 మంది మావోయిస్టుల్లో ములుగు జిల్లా వెంకటాపురం మండలం యాకన్న గూడెం గ్రామస్తుడు మడవి మాస ఏసీఎం హోదాలో పీపీసీఎం బెటాలియన్ లో పని చేశాడని, ఇతను 2010లో మావోయిస్టు పార్టీలో చేరి బెటాలియన్ కమాండర్ ఇడుమా ఆధ్వర్యంలో పనిచేస్తూ పలు హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నట్లు చెప్పారు. బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చకి జోగారామ్ అలియాస్ జోగా పామేడు ఏరియా కమిటీలో ఏసీఎం హోదాలో పనిచేశాడని, ఇతను పార్టీ సభ్యుడు నుంచి 2016లో ఏరియా కమిటీ సభ్యునిగా హోదా పొంది కోమటిపల్లి ఆర్పీసీకి మిలీసియా చీఫ్ గా పని చేస్తున్నట్లు తెలిపారు. బీజాపూర్ జిల్లాలోని తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగా పువ్వార్తి ఎల్ వోఎస్ డిప్యూటీ కమాండర్, ఏసీఎం హోదాలో పనిచేసినట్లు తెలిపారు. 2016లో పార్టీలో చేరిన ఇతను 2020లో ఏరియా కమిటీ సభ్యునిగా ప్రమోషన్ పొందినట్లు తెలిపారు. ఈ ముగ్గురూ ఛత్తీస్ గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో పోలీసులపై జరిగిన దాడులు, పోలీసులు పలువురు మరణించిన ఘటనల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. పూణేం సుక్కు 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యునిగా పని చేశాడని ఎస్పీ తెలిపారు.

కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడైన కోరం పాపారావు, కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రౌతు హనుమయ్య, హనుమ మడవి, వెట్టి వెంకన్న, మాససోడి, మడకం దేవా, మడవి జోగా, బీరబోయిన నారాయణ, సోడి మాసు, దూడి జయరాం, మజ్జి విజయ్, ఘరిటి రవన్న, కొత్తకొండ మజ్జి హైమావతి, కల్లూరి శాంత, తిరుపతమ్మ, మజ్జి నాగరత్న, మజ్జి తిరుపతమ్మ, సుశీల లొంగిపోయిన వారిలో ఉన్నట్లు ఎస్పీ శబరీష్ తెలిపారు. ఈ సమావేశంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సీఆర్పీఎఫ్ పీఎంజీ పంచమీలాల్, ములుగు డీఎస్పీ రవీందర్, వెంకటాపురం, పస్రా సీఐలు కుమార్, రవీందర్ వెంకటాపురం, కన్నాయిగూడెం ఎస్సైలు ఎస్ఐ తిరుపతి, వెంకటేష్ పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### మాజీ సర్పంచ్ ల అర్ధనగ్న ప్రదర్శన

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా..

పాల్గొన్న నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు

అక్షర దర్బార్, పరకాల : పెండింగ్ లో ఉన్న సర్పంచుల బిల్లులు చెల్లించాలని కోరుతూ మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళులర్పించి ప్రగతి భవన్ కమిషనర్ దివ్య జ్యోతి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నరెడ్డికి సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ సర్పంచ్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిరసనగా అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నడికూడ తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలల నుండి జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో, పంచాయతీరాజ్ కమిషనర్ కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, అధికారులు సర్పంచుల గోడును పట్టించుకోకపోవడంతో ప్రజా భవన్ ముందు అర్ధ నగ్న నిరసన తెలపడంతో పోలీసులు మాజీ సర్పంచ్లను తీవ్రవాదుల్లాగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం అన్యాయమని పేర్కొన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచుల పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేసి సర్పంచ్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## కన్నకొడుకు కర్కశత్వం

- తల్లి చనిపోవడంతో చివరి చూపు కూడా చూడని వైనం
- మానవత్వమే సిగ్గుపడేలా ఘటన..
- తల కొరివి పెట్టాల్సింది పోయి ఇంటికి తాళం పెట్టి పరారీ
- పోలీసుల చొరవతో దహన సంస్కారాలు

అక్షర దర్బార్ చిట్యాల : ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన తల్లి శవాన్ని తన వద్దకు తీసుకురావద్దని ఇంటికి తాళం వేసుకుని కన్నకొడుకు పరారయ్యాడు. సభ్య సమాజం సిగ్గుపడి తలదించుకునే ఘటన చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గోనెల రాధమ్మ భర్త మరణం అనంతరం గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తోంది. ఈమెకు ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ క్రమంలో కుమారుడైన ఓదెలు ఆమెను నిత్యం వేధించేవాడు. కొడుకు బాధలు భరించలేక కిరాయి ఇంట్లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తోంది. ఈ క్రమంలో గురువారం గ్రామంలో జరుగుతున్న ఈజీఎస్ పనులకు వెళ్లి అస్వస్థకు గురై పడిపోయింది. పక్కనే పనులు చేస్తున్న రాధమ్మ కుమారుడు ఓదెలు తల్లిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వెళ్లిపోయాడు. దీంతో స్థానికులు ఆమెను భూపాలపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. తల్లి మృతి చెందిన విషయం ఓదెలుకు తన చెల్లెలు చేరవేయగా స్పందించకపోగా తల్లి శవాన్ని తన ఇంటికి తీసుకురావద్దని సోదరిని హెచ్చరించాడు. దీంతో విషయాన్ని గ్రామస్తులకు తెలుపడంతో గ్రామస్తులు ఓదెలుకు ఎంత నచ్చజెప్పినా వినకుండా ఇంటికి తాళం వేసుకొని భార్య పిల్లలతో పరారయ్యాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టారు. దీంతో గ్రామస్తులు చందాలు వేసుకొని దహన సంస్కారాలను పూర్తి చేశారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

# సాంకేతిక విద్యాభివృద్ధికి కాంగ్రెస్ పునాది

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- రూ.28 కోట్లతో పాలిటెక్నిక్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ
- పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య, కుడా చైర్మన్



పాలిటెక్నిక్ కళాశాల భవనానికి భూమి పూజ చేస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ: నూతన పాలిటెక్నిక్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.28 కోట్లు మంజూరు చేసింది. శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ తో కలిసి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో సాంకేతిక విద్యాభివృద్ధికి పునాదులు వేసింది భారతీయ జాతీయ కాంగ్రెస్ అని, పార్టీ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయంలో 1955లో వరంగల్ పట్టణ నడిబోడ్డున సాంకేతిక విద్యాలయం పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేయబడిందని అన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సాంకేతిక విద్యా శాఖా మంత్రిగా ఉన్న జిల్లాకు చెందినా హయగ్రీవచారి కూడా ఈ కళాశాలను ఎంతో అభివృద్ధి చేసారని చెప్పారు.

జేటిపిఎం స్థాయి నుంచి డిప్లొమా పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యనూ అందించే స్థాయికి ఎదిగిన వరంగల్ పాలిటెక్నిక్ లో విద్య అభ్యసించిన వారు అంతర్జాతీయం, దేశ, రాష్ట్ర వ్యాప్తంగా అత్యున్నత శిఖరాలను అధిరోహించి, ఉన్నత స్థానాల్లో స్థిరపడి ఉన్నారని తెలిపారు. నేటికి 70 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2014 తెలంగాణా ఆవిర్భావం నాటికి అత్యంత శిథిలావస్థకు చేరుకొని ప్రమాద భరితంగా మారింది. ఆ సందర్భంలో ఆ నాటి విద్యార్థి నాయకులు, విద్యార్థులు సంభందిత సాంకేతిక విద్యాశాఖా ఉన్నతాదికారుల , వరంగల్ జిల్లా యంత్రాంగం, ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేక సార్లు సమస్యను తెలియ చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఆనాటి విద్యార్థి నాయకుడు మేకల అక్షయ్ కుమార్ నేతృత్వంలో విద్యార్థులు అనేక మార్లు ధర్నాలు నిరాహార దీక్షలు, తరగతుల బహిష్కరన చేసిన కూడా ఆనాటి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం పట్టించుకోలేదు, నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు.

తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక కళాశాల పూర్వ విద్యార్థులు ప్రిన్సిపాల్ మా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈవీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు వచ్చి కలవడంతో పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనానికి నిధులు కావాలని లేఖ రాయడం జరిగిందని తెలిపారు. గత దశాబ్ద కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న ఈ సమస్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.28 కోట్లు పాలిటెక్నిక్ భవనానికి విడుదల చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్, డాక్టర్ రామ్ ప్రసాద్, కళాశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈవీ శ్రీనివాస్ రావు, మేకల అక్షయ్ కుమార్, శ్రీ విద్య, కుమ్మరి వేణు. బానోత్ వెంకన్న, రవితేజ, కుమార్, దయాకర్, శ్రీలేఖ, కళాశాల గత ప్రిన్సిపల్ రామనారాయణ, వెంకట నారాయణ, బోధనా సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా సక్సెస్

- 23,238 మంది నిరుద్యోగులు హాజరు
- 5,631 మందికి నియామక పత్రాలు
- సహకరించిన వారికి మంత్రి సురేఖ థ్యాంక్స్

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో రైల్వే స్టేషన్ సమీపాన గల ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరిగింది. భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరు కావడంతో ఈ జాబ్ మేళా విజయవంతమైంది. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రి కొండా సురేఖ అందజేశారు. నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో ఉపయోగ పడతాయని మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా అన్నారు. నిరుద్యోగుల కళ్ళల్లో ఆనంద భాష్పాలతో కనిపించాయి. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేయటం వల్ల జాబ్ మేళా సక్సెస్ అయిందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 23,238 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 5,631 మందికి ఉద్యోగాలు లభించాయి. 18 వేల మంది రిజిస్టర్ చేసుకోగా... 9046 మంది ఉద్యోగ అభ్యర్థికి ఫైనల్ రౌండ్ కి షార్ట్ లిస్టు అయ్యారు. పెద్ద సంఖ్యలో యువత హాజరై సంపూర్ణంగా వినియోగించుకోవడం పట్ల మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన వారికి మంత్రి సురేఖ కృతజ్ఞతలు చెప్పారు.





## నర్సింహారావును పరామర్శించిన మంత్రి

**తక్షణ సాయంగా రూ.20వేలు అందజేసిన సీతక్క**

**మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన**

అక్షరదర్బార్, మంగపేట: ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు మోట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నర్సింహారావు హనుమకొండ మాక్స్ కేర్ హాస్పటల్ లో చికిత్స పొందుతుండగా శుక్రవారం ఆయన్ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పరామర్శించారు. తక్షణ సాయంగా రూ.20 వేల ఆర్థిక సహాయం చేశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మంత్రి సూచించారు.

# అభివృద్ధికి సహకరించండి

- రెవెన్యూ మంత్రి పొంగులేటిని కలిసిన వాజేడు కాంగ్రెస్ నాయకులు
- పలు సమస్యలపై వినతి పత్రం అందజేత



మంత్రి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

అక్షరదర్బార్, వాజేడు: రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ములుగు జిల్లా వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పినపాక నియోజకవర్గంలో కలిసి వాజేడు మండల అభివృద్ధికి సహకరించాలి అంటూ పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. వాజేడు మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉందని, వెంటనే కూల్చివేసి దాని స్థానంలో కొత్త భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలను వాజేడు నుంచి ములుగు వెంకటాపూర్ మండలానికి తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఆ కళాశాల తరలింపును నిలిపివేసి ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ఈ ప్రాంతంలోనే కొనసాగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వాజేడు మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయాన్ని స్వార్థ బుద్ధితో ఇక్కడి ఆఫీసర్స్ వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారని, మండల పరిషత్ కార్యాలయాన్ని మండల కేంద్రంలోనే నిర్మించేలా ఆదేశాలు జారీ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాకర్లపూడి కళ్యాణ్, వాజేడు సొసైటీ ఉపాధ్యక్షులు జగన్నాథరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు పోలూరి వేణు, గొడుగులూరు మోహన్ రావు, తల్లడి నాన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915